# ఉత్కంఠ పోరులో..
# నెగ్గేదెవరు..!

| మహబూబ్‌నగర్ పార్లమెంట్.. | |
|---|---|
| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
| కొడంగల్ | 71.04 |
| నారాయణపేట | 69.13 |
| మహబూబ్‌నగర్ | 66.27 |
| జడ్చర్ల | 77.92 |
| దేవరకద్ర | 74.50 |
| మక్తల్ | 71.63 |
| షాద్‌నగర్ | 77.40 |
| మొత్తం | 72.43 |

| నాగర్‌కర్నూల్ పార్లమెంట్ | |
|---|---|
| వనపర్తి | 66.66 |
| గద్వాల | 74.93 |
| అలంపూర్ | 74.06 |
| నాగర్‌కర్నూల్ | 67.94 |
| అచ్చంపేట | 65.11 |
| కల్వకుర్తి | 72.51 |
| కొల్లాపూర్ | 65.11 |
| నాగర్‌కర్నూల్ | 69.46 |

- బీజేపీ,కాంగ్రెస్ మధ్యే పోటా పోటీ..
- పెద్ద ఎత్తున క్రాస్ ఓటింగ్ ?
- అత్యధికం జడ్చర్ల 77.40శాతం..
- అత్యల్పం అచ్చంపేటలో 65.11శాతం పోలింగ్
- పెరిగిన ఓటింగ్ ఎవరికి కలిసివచ్చేనో..
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం



స్ట్రాంగ్ రూమ్‌కు సీల్ వేస్తున్న రిటర్నింగ్ అధికారి జి రవినాయక్, ఎన్నికల పరిశీలకుడు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 14, ప్రభాతవార్త:** గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈసారి ఓటింగ్ శాతం పెరగడంతో రాజకీయంగా చర్చ మొదలైంది. పోలింగ్ శాతం గతానికంటే సుమారు రెండుశాతం పెరిగింది. అయితే పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి కలిసివస్తుందో వేచి చూడాల్సిందే. గతంలో కంటే ఈసారి పోలింగ్ సమయాన్ని గడువు పొడిగించారు. ఉదయం 7నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉండాల్సిన పోలింగ్ సాయంత్రం 6గంటల వరకు పొడిగించడంతో అర్ధరాత్రి వరకు పోలింగ్ శాతం వెలువడలేదు. సమయం పెంచడం కూడా పోలింగ్ శాతం పెరగడానికి ఒక కారణంగా చెప్పవచ్చు, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా ముగిశాయి. సోమవారం ఒకటి రెండు చోట్ల పోలింగ్ బహిష్కరణ మినహా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో మొత్తంగా 72.43శాతం పోలింగ్ నమోదు అయ్యింది. అందులో మహిళల పోలింగ్ శాతం 71.24 ఉండగా, పురుషులు 73.65శాతం పోలింగ్ నమోదైంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో అత్యధికంగా 77.40శాతం పోలింగ్ నమోదు కాగా, అత్యల్పంగా అచ్చంపేటలో 65.11శాతం నమోదైంది.

**ఎవరి ధీమా వారిదే..**

పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరి ధీమాలు వారు ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులు, నేతలు ప్రజలు ఆరు గ్యారంటీలను రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని నమ్మి పెద్ద ఎత్తున ఓట్లు వేశారని అందుకే ఓటింగ్ శాతం పెరిగిందని చెబుతుండగా, బీజేపీ నేతలు మాత్రం కేంద్రంలో మోడీ ఉండాలని, మోడీ మానియా వల్లే ఓటింగ్ శాతం పెరిగిందని అది తమకే కలిసి వస్తుందని అంటున్నారు. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ నాయకులు సైతం గ్రామాల్లో ప్రజలు ఆరు గ్యారంటీలను నమ్మడం లేదని, ఇప్పటికే కరెంట్ నీళ్లకు సమస్యలు మొదలయ్యాయని అందుకే మళ్లీ కేసీఆర్‌కు మద్దతుగా తమకు ఓట్లు వేశారని చెబుతున్నారు. ఏదిఏమైనా పెరిగిన ఓటింగ్ ఏ పార్టీకి మేలు జరుగుతుందో చూడాల్సిందే. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్‌లో ప్రధానంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యే ఉన్నట్లు తెలుస్తున్నది. క్రాస్ ఓటింగ్ పెద్ద ఎత్తున జరిగినట్లు సమాచారం. నువ్వా నేనా అనే తరహాలో పోటీ ఉన్నట్లు తెలుస్తున్నది. ఈసారి అనూహ్యంగా ఓటింగ్ శాతం పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే డబ్బు, మద్యం తక్కువ పంపిణీ జరిగినా స్వచ్ఛందంగా ఓటు వేసినట్లు తెలుస్తున్నది. ఎలాంటి ప్రలోభాలకు ఆశపడకుండా ఓటింగ్ శాతం పెరగడం ఒక మంచి మార్పునకు నాందిగా చెప్పవచ్చు.

## స్ట్రాంగ్ రూమ్‌లో అభ్యర్థుల భవితవ్యం..

**జూన్ 4న వెలువడనున్న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు**

సోమవారం (13మే) జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పోలైన ఈవిఎంలను మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరచారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోకి వచ్చే కొడంగల్, నారాయణపేట, మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, మక్తల్, షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎంలన్నింటిని పాలమూరు యూనివర్సిటీలో ఎగ్జామినేషన్ బ్రాంచ్, లైబ్రరీ బ్లాక్, ఇండోర్ గేమ్స్ కాంప్లెక్స్,ఇండోర్‌స్టేడియం,ఫార్మాస్యూటికల్ బ్లాక్‌లోని భవనాల్లో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరు కాగా, జిల్లాకలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రవినాయక్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌ల ఆధ్వర్యంలో ఈవిఎంలను భద్రపరిచారు. ఈవిఎంలు భద్రపరచిన స్ట్రాంగ్ రూములతో పాటు చుట్టు మొత్తం పూర్తిగా కేంద్ర బలగాల భద్రతలో ఉంచడం జరిగింది. సోమ వారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఈవిఎంలు అన్ని మంగ ళవారం ఉదయం వరకు పాలమూరు యూనివర్సిటీకి చేరుకోగా వాటన్నింటిని స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్‌తో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.


మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# గ్రామాల్లో కాంగ్రెస్‌పై వ్యతిరేకత..!

**గ్యారంటీలు ఎక్కడ అమలు కాలేదు.. ఓటింగ్‌లో పాల్గొన్న ప్రజలందరికి కృతజ్ఞతలు**

**మీడియా సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపి అభ్యర్థి డికె అరుణ**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్‌పై వ్యతిరేకత మొదలైందని ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలు కాలేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపి అభ్యర్థి డికె అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్న జరిగిన ఎన్నికల్లో గత ఎన్నికల కంటే ఓటింగ్ పర్సంటేజీ పెరిగిందన్నారు. ఉదయం 7 గం.లనుంచి ఎలక్షన్ బూతుల దగ్గర ప్రజలు బారులు తీరారని పేర్కొన్నారు. తన విజయం కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గ ఓటింగ్ పర్సంటేజ్ 10 శాతం పెరిగిందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ధీటుగా పార్లమెంట్ ఎన్నికలు జరిగాయన్నారు. గ్రామంలో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ నరేంద్ర మోడీకి ఓటు వేశారని ధీమా వ్యక్తం చేశారు. మరోసారి నరేంద్రమోడీ ప్రధాని కావాలని ప్రజల్లో చైతన్యం వచ్చిందన్నారు. నరేంద్రమోడీ తనను ఆశీర్వదించి పాలమూరులో ఎంపి అభ్యర్థిగా నిలబెట్టాలని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు పలుచోట్ల తమ కార్యకర్తల మీద దాడిచేసి గ్రామంలో ఉన్న యువకులకు ఫోన్‌చేసి బెదిరించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలు అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్టానికి అనేక సంక్షేమ పథకాలు అందించిందని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రతి పేదవాడికి విద్య, వైద్యం, ఆరోగ్యం, రోడ్లు, రైల్వే, గ్రామీణ వ్యవస్థ, మరుగుదొడ్లు, ప్రతి ఊళ్లో సిసి రోడ్లు, గ్రామ పంచాయతీలు, ప్రకృతి వనాలు, ఉజ్వలగ్యాస్, ప్రతి రైతుకు, ఆర్థిక సహాయం, కరోనా వ్యాక్సిన్ ఉచిత రైస్ అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజారెడ్డి, నాయకులు పాండురంగారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, అచ్చుగట్ల అంజయ్య, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

## భగీరథుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి...

**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**



భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 14 ప్రభాతవార్త:** భగీరథ మహర్షి లోకానికి అందించిన స్ఫూర్తితో ముందుకు సాగాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల భవన్‌లో, మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో ఘనంగా భగీరథ జయంతి వేడుకలను సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, రాష్ట్ర సగర సంఘం ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యంసాగర్‌లు హజరయ్యారు. తూడుకుర్తి గ్రామంలో భగీరథ మహర్షి విగ్రహా ప్రతిష్టాపన చేసి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఐదవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని భగీరథ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకాశ గంగను తన కఠోర దీక్షతో మెప్పించి భూమికి తీసుకొచ్చిన మహర్షి భగీరథుడు అని ఆయన కొనియాడారు. ఒకప్పుడు సగర కులస్థులు రాజులుగా రాజ్యాలను పాలించినప్పటికి ఇప్పుడు వారు ప్రతి గ్రామంలో ఆర్థిక వనరులు కోల్పోయి చాలా బీద స్థితిలో ఉన్నారని, వారందరు రాజకీయంగా ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో ఎదగాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి వ్యక్తి మరొక వ్యక్తికి సహాయ సహకారాలు అందిస్తూ తాము నివసిస్తున్న ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు కల్పిస్తానని, రాజకీయంగా ఎదిగేందుకు తాను ఎప్పుడు సగరులకు తోడుంటానని తెలిపారు. జిల్లా కేంద్రంలో, తూడుకుర్తి గ్రామంలో సగర కమ్యూనిటీ భవనాలు నిర్మించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించి స్థల సేకరణ చేపిస్తానన్నారు. కార్యక్రమంలో యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మహేందర్, ఆవుల భాస్కర్ బాబు, సంఘం నాయకులు ఆవుల కట్టయ్య, గుంటి శ్రీనివాసులు, సెంచటి శ్రీనివాసులు, సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.



భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

## తప్పనున్న తాగునీటి కష్టాలు..!

**నారాయణపూర్ నుంచి బిరబిరా కృష్ణా జలాల పరుగులు**

**సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు 1.9 టిఎంసిలు విడుదల**



**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 14 ప్రభాతవార్త :** జూరాల జలాశయం అడుగంటి పోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఏర్పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం ముందస్తుగానే అప్రమత్తమైంది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తాగునీటి ఇబ్బందులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఇటీవలే తీసుకెళ్లారు. ఈ క్రమంలో స్పందించిన సీఎం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి రెండు టీఎంసిల నీరు విడుదలకు ఒప్పించారు. ప్రభుత్వం ముందు చూపుతో పాలమూరు ప్రజలకు తాగునీటి తిప్పలు తప్పనున్నది. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కర్ణాటక ప్రభుత్వం నారాయణపూర్ డ్యాం నుంచి 1.9 టిఎంసిల నీటిని విడుదల చేయడంతో మంగళవారం సాయంత్రానికి కృష్ణ మండలంలోని కురువాపురం దత్తపీఠం వద్దకు కృష్ణా జిల్లాలో చేరుకున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో ఈ వేసవిలో నీటి ఎద్దడి తప్పనున్నది. కృష్ణా జిల్లాలో నేటి ఉదయం కల్లా జూరాల బ్యారేజ్‌కు చేరుకుంటాయని అధికారులు చెబుతున్నారు.

# ఈవీఎం యంత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో భద్రం...

- **నాగర్‌కర్నూల్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ సమక్షంలో ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లకు సీల్...**
- **నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం (12) ఎస్సీ లోక్‌సభ స్థానానికి సోమవారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం మెషిన్లను నాగర్‌కర్నూల్ పట్టణంలోని నెల్లికొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ స్ట్రాంగ్ రూమ్‌లో సీల్ వేసి భద్రపర్చారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానానికి మే 13న నిర్వహించిన పోలింగ్‌కు సంబంధించిన ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అబ్జర్వర్ రుచేష్ జైవన్షి సమక్షంలోస్ట్రాంగ్ రూమ్‌లకు సీల్ వేసి భద్రపర్చడం జరిగింది. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లకు సీఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బంది రౌండ్ ది క్లాక్ నిరంతరం మూడంచల పటిష్ట భద్రత మధ్య పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ వారిగా మార్కెట్ యార్డ్‌లో నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్, వనపర్తి, అలంపూర్, గద్వాల్ అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం యంత్రాలను స్ట్రాంగ్ రూమ్‌లను పలువురు అభ్యర్థుల సమక్షంలో సీల్ వేసి పటిష్ట భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పోలింగ్ ప్రక్రియపూ స్క్రూటినీ నిర్వహించారు. జర్నల్ అబ్జర్వర్ అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పలు పోలింగ్ కేంద్రాల పీఓ డైరీ 17 సి 17 ఫార్మెట్లను పరిశీలించి ఓటర్ వివరాలను వెల్లడించారు. పార్లమెంట్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ నిర్వహించిన విధానంపై అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. నియోజకవర్గ పరిధిలో పోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేలా సహకరించిన అభ్యర్థులకు, ప్రజలకు వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, కే.సీతారామారావు, గద్వాల, వనపర్తి అదనపు కలెక్టర్లు, ఏఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



స్టాంగ్ రూమ్‌కు అధికారులతో కలిసి సీల్ వేయించిన కలెక్టర్

## ప్రజలందరికి కృతజ్ఞతలు..

**నా గెలుపునకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు**

**ఓటుహక్కు వినియోగించుకున్న వారందరికి అభినందనలు**

**సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి**



మాట్లాడుతున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో స్వచ్ఛందంగా పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకు న్న ప్రజలందరికి ఎంపి అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా తమ అమూల్యమైన సమయాన్ని పాలమూరు ప్రాంతానికి కేటాయించి ప్రచార సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రుల, శాసనసభ సభ్యులతో పాటు గతకొన్ని నెలలుగా శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ విజయ తీరాల వైపు నడిపించడానికి ఎత్తిన జెండాను దించకుండా అహర్నిశలు కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాల్లో పర్యవేక్షించి పోలింగ్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరిగేలా చర్యలు చేపట్టిన ఉన్నతాధికారులకు, అధికారులకు, పోలీస్ యంత్రాంగానికి ఆయన అభినందనలు తెలిపారు.

# వనపర్తిని కాంగ్రెస్ అడ్డగా మార్చింది వనపర్తి ప్రజలు..!

- కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్షగా ప్రజలతీర్పు..!
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను బలి పశువును చేశారు...!
- బిజెపి,బిఆర్ఎస్‌లు లోపాకారి ఒప్పందం..!
- వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మే 14 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని నంది హిల్స్ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి అ సమావేశంలో మాట్లాడుతూ వనపర్తి గడ్డ కాపాడాలని సేవ్ వనపర్తి ,సేవ్ కాంగ్రెస్ అనే నినాదంతో ముందుకెళ్లిన ప్రజలు,కాంగ్రెస్ కార్యకర్తలు గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నారు కాంగ్రెస్ పార్టీ అయితేనే శ్రీరామరక్షగా భావిస్తూ ప్రజలు భారీ మెజార్టీతో నన్ను గెలిపించారు అని అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే తీర్పు వస్తుందని గట్టి విశ్వాసం నాకు ఉంది అని అన్నారు. గుడ్ మార్నింగ్ వనపర్తి అనే ప్రోగ్రాంతో దాదాపు 45 వేల నుంచి 50 వేల ప్రజలను కలిశాను ప్రతి ఇంటికి ఎమ్మెల్యే మేఘారెడ్డిగా ప్రతి గడప తొక్కాను అని అన్నారు పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు లోపాకారి ఒప్పందంతో చేసుకొని ఎన్నికలలో పాల్గొన్నారు ఎన్నికల రోజునా ఉదయం 9:30 వరకు ఉన్న పోలింగ్ ఏజెంట్లు ఉన్నారు ఆ తర్వాత ఎక్కడ వెళ్లిపోయారు అని ప్రశ్నించారు. అసలు బిజెపి, బీఆర్ఎస్ పార్టీ ఉన్న సంబంధం ఏంటి లోతుగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది అన్నారు మరి ముఖ్యంగా వనపర్తిలో అవినీతి కబ్జాలు కాపాడుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ బిజెపి కి మద్దతు తెలిపారు అన్నారు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని మోసం చేసి ఆయనను అభ్యర్థిగా నిలబెట్టి బలి పశు చేశారు అన్ని అన్నారు. నన్ను పాలమ్మిన టిప్పర్ డ్రైవర్ అనరాని మాటలు మాట్లాడారు ,వాళ్ల కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారు ,మీ పొలిటికల్ గ్రాఫ్ తీయండి ,నా పొలిటికల్ గ్రాఫును తీసి చూపిస్తాను ,కడుపులో నుంచి విషం కక్కి మాట్లాడుతున్నారు. ,వనపర్తి 14 రోజుల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించారు.ఈక ఆయన మాజీ ఎమ్మెల్యే,అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతుగా నిలిచి,పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కడ ఎళ్ళాడు అని ప్రశ్నించారు మరి అతను ఎక్కడ వెళ్ళిపోయాడు కొంత మంది నన్ను అబ్యర్ధి చేయలేదు అంటున్నారు. అభివృద్ధి కొరకు అన్ని రకాలుగా ప్రయాత్నాలు జరుగుతున్నాయి నేను గ్రామస్థాయి నుంచి వచ్చిన వ్యక్తిని,ఎవరితో ఎలా మాట్లాడాలి ఎవరితో ఎలా ఉండాలి ఎవరితో ఎలా పని చేయించుకోవాలి అని తెలిసిన వ్యక్తిని నా దగ్గర చెంచాగిరి చేసిన వాల్లకు ,కాంట్రాక్టులు ఇవ్వను నవంబర్ 30 వరకు నిజాయితీగా పని చేసిన లీడర్లకు పదవులు వస్తాయి తప్ప, తెల్ల బట్టలు వేసుకొని ఫోటోలకు ఫోజులు ఇచ్చినవారికి ఎట్టి పరిస్థితిలో పదవులు ఇవ్వను అని అన్నారు. పొద్దున్న ఒక జెండా సాయంత్రం ఒక జెండా నాయకులు ఉన్నారు వారిని ఎట్టి పరిస్థితుల్లో నమ్మను జర్నలిస్టుల ఇళ్ల స్థలాల గురించి నా మీద కొందరుతప్పడు ,ఆరోపణలు చేస్తున్నారు ఆ యొక్క భూమిలో నా పాత్ర ఎటువంటి లేదు అన్నారు.మీ అందరూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నా కోసం ఎంతో కష్టపడ్డారు మీకు అన్యాయం చేయనని తొందరలో అనువైన స్థలాన్ని చూసి ఈగ వాల కుండ ఏర్పాటు చేసి పట్టాలు ఇస్తాను అన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో మండల స్థాయి నుంచి గ్రామస్థాయి పట్టణ స్థాయి వరకు అందరూ బాగా పని చేవారు వారందరికి ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.పట్టణ అద్యక్షుడు,చీర్ల చందర్,తైలం శంకర్ ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్,పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్,వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ ,కౌన్సిలర్ భాష నాయక్ ,సాయి చరణ్ రెడ్డి,మైనార్టీ నాయకుడు రహీం,వహీద్ ,నాయకులు ఎల్ఐసి కృష్ణ,ఉమ్మల రాములు,సత్యశిల రెడ్డి,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను బర్తరఫ్ చేయాలి యూటీఎఫ్ డిమాండ్

**ఆత్మకూరు మే 14 ప్రభాతవార్త :** ఎన్నికల విధుల్లో పాల్గొని సమానమైన రెమ్యూనరేషన్ అడిగినందుకు ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన నారాయణఖేడ్ ఆర్ డి ఓ ను తక్షణమే భరతం చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆత్మకూర్ అధ్యక్ష కార్యదర్శులు రియాజుద్దీన్ అగ్రిప్ప రాములు బిటి కిరణ్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు సమాన వేతనం చెల్లించాలని ఈ నెల 11న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసినప్పటికి నారాయణఖేడ్ ఆర్ డి ఓ మాత్రం పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఉద్యోగస్తులపై పక్షపాత ధోరణితో వ్యవహరించి తారతమ్య భేదాలు చూపించడమే కాకుండా లాఠీచార్జికి పాల్పడిన పోలీసుల పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ఎన్నికల విధుల్లో పాల్గొని గుండెపోటుతో మరణించిన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు లేని పక్షంలో టీఎస్‌యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా వారు హెచ్చరించారు.

## ప్రమాద బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే

**శ్రీరంగపురం మే 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో గత వారంరోజుల క్రితం ఉపాధి హామీ కూలీ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు కింద పడిన గొల్లవాళ్ళ గోవిందమ్మ అనే బాధితురాలిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళవారం పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే బాధితురాలితో మాట్లాడుతూ గోవిందమ్మ ఆరోగ్య పిరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాన్నికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఎలాంటి అవసరమున్న తనను



సంప్రదించాలని బాధితురాలితో అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఏస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వరయ్య, మండగిరి చిన్న గోవిందు, పరుశరాముడు, తిరుపతయ్య, లోకేష్ శేఖర్ నాగసానిపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత..

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 14 ప్రభాతవార్త :** ఉమ్మడి జిల్లాలోని గద్వాలలో మెడికల్ అండ్ హెల్త్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్న సూర్యప్రకాష్ 2020 సంవత్సరంలో అకారణంగా మరణించారు. ఆయనకు రావాల్సిన బెనిఫిట్స్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్‌హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్‌తో మాట్లాడి





చర్చించి ఆయనకు రావాల్సిన పిఎఫ్, ఏరియర్స్ డబ్బులు రూ. 5 లక్షల 78 వేలు ఆయన భార్య లక్ష్మికళకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెన్షన్ ఏరియాస్ నష్టపరిహారం డబ్బులు తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు భూపాల్, రాష్ట్ర కార్యదర్శ విజయవర్ధన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, కె. రమేష్, రజాక్, శేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వదర గాలన్న తదితరుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మికళ యూనియన్ రాష్ట్ర భవన నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళంగా లక్ష్మికళ ఆమె కుమారుడు పవన్ కళ్యాణ్‌కు అందజేశారు.

## ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**కల్వకుర్తి, మే 14 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో సగర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ చైర్మన్ సదానందంగౌడ్, బీసీ సబ్‌ప్లాన్ అధ్యక్షులు రాజేందర్‌లు పాల్గొని మాట్లాడుతూ దివి నుంచి భువికి గంగజలాన్ని తీసుకొని రావడానికి భగీరథుడు చేసిన కఠోరమైన తపస్సు గురించి గూడులేక సంచార జీవనం సాగిస్తున్న తరుణంలో స్థిరమైన నివాసం అందించే లక్ష్యంతో నేటి ఇంజనీరింగ్ టెక్నాలజీని అందనంత అద్భుతమైన కట్టడాలు, కోటలు, భవనాలు, బురుజులు సగరులు నిర్మించారన్నారు. అదే విధంగా సగరుల ఐక్యతను రాజకీయ చైతన్యం గురించి వివరించారు. కార్యక్రమంలో



సగర సంఘం నాయకులు వివేకానంద స్వామి, చిరంజీవి, రాములు, భీమయ్య, యాదయ్య, నర్సింహ్ములు, సగర సంఘం యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గురువుకు శిష్యుల ఆర్థిక చేయూత...

**కల్వకుర్తిటౌన్, మే 14 ప్రభాతవార్త:** తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి అనారోగ్యం భారిన పడిన విషయం తెలుసుకున్న కల్వకుర్తి పట్టణంలోని శ్రీ చైతన్య ప్రైవేటు పాఠశాలలో 2000 సం॥లో ఎస్సెస్సీ చదువుకున్న విద్యార్థులు మంగళవారం తమ గురువు తిరుపతిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డికి



వైద్య ఖర్చుల నిమిత్తం రూ.74ల నగదు అందించి గురువు పట్ల తమకు ఉన్న ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ఖలీల్, వినయ్, ఖాదర్, రామకృష్ణ, శ్రీనివాసులు, మహావీర్, వంశీ, హరికాంత్, లక్ష్మీకాంత్, హరివర్ధన్ తదితరులు ఉన్నారు.

## కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**గద్వాల ప్రతినిధి మే 14 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా యందు 2024/25 విద్యా సంవత్సరానికి గాను కార్పొరేట్ ఇంటర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తూ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి శ్వేతా ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ/ఎస్టీ/ఇబిసి /బిసి/మైనారిటీ/ దివ్యాంగుల విద్యార్థులు పదవ తరగతిలో 7 జీపిఎ పైగా మార్కులు సాధించిన విద్యార్థులు కమిషనర్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఈనెల 15 వ తేదీ నుండి ఆన్లైన్ లో వెబ్ సైట్ నందు దరఖాస్తు చేసుకొగలరని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవలసిందిగా తెలిపారు.

## అదుపు తప్పి ఆటో బోల్తా...

### ఒకరు మృతి... పలువురికి గాయాలు..

**కల్వకుర్తి, మే 14 ప్రభాతవార్త:** అదుపు తప్పి ఆటో బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురికి గాయాలైన సంఘటన మంగళవారం చారకొండ మండలం శిర్సనగండ్ల గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. చారకొండ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలానికి చెందిన రుద్రాయిగూడెం గ్రామం నుంచి 14 మంది కూలీలు పనిచేసి తిరిగి ప్రయాణిస్తుండగా శిర్సనగండ్ల గ్రామం వద్ద ఆటో బోల్తా పడింది. ఆరెకంటి వెంకటమ్మ (54) ప్రమాదంలో



ప్రమాదంలో మృతి చెందిన వెంకటమ్మ

అక్కడికక్కడే మృతి చెందినది. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదంలో మేకల రాములమ్మ, కొంపల్లి చంద్రమ్మలతో పాటు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఎస్ఐ రాజశేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని వెంకటమ్మ మృతదేహన్ని పోస్టుమార్టానికి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మలుపు వద్ద అతివేగమే ప్రమాదానికి కారణమని ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు



మండలపరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకను నిర్వహించిన నాయకులు



మహర్షి జయంతి వేడుకను నిర్వహించిన సగర సంఘం నాయకులు





భగీరథ జయంతి వేడుకల్లో పాల్గొన్న సగర సంఘం సభ్యులు



కొత్తకోటలో మహర్షి జయంతి జరుపుకుంటున్న నాయకులు

**ఇటిక్యాల మే 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో మంగళవారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర సంఘం మండల కోశాధికారి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు జోగులాంబ గద్వాల జిల్లా సగర సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగుల రవి , రాగన్న , పెద్ద లక్ష్మన్న, వెంకటన్న, రాముడు, గోపి, అంజి, రాజేష్, దశరథం, సాగర్, జమ్మన్న, పరుశరాముడు, రఘు, సాగర్, వెంకటన్న, ఆంజనేయులు, మధు, వీరేష్, రామకృష్ణ, తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని గార్లపాడు గ్రామంలో మండల సగర సంఘం అధ్యక్షులు పెద్ద భీముడు ఆధ్వర్యంలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి నాగరికత నేర్పిన జాతి సగర జాతి అని అలాగే గ్రామ సగర సంఘం అధ్యక్షుడు మధుసాగర్ మాట్లాడుతూ భగీరథుడు తన తపస్సుతో దివి నుంచి భువికి గంగను తీసుకువచ్చి పట్టుదలకు మారుపేరుగా నిలిచారని నాయకులకు గుర్తు చేసుకున్నారు. సగర సంఘం నాయకులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రవి చంద్ర సాగర్, రాజశేఖర్, వెంకటేశ్, మల్లేశ్, శ్రీరాములు, రాము సాగర్, తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరంగాపురం మే 14 ప్రభాతవార్త :** భగీరథ మహర్షి జయంతి వేడుకలు శ్రీరంగాపురం మండల కేంద్రంలో మంగళవారం సగర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భగీంథ మహర్షి విగ్రహానికి సంఘం సభ్యులు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజి ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్ మాట్లాడుతూ పట్టుదలకు త్యాగానికి మారుపేరు భగీరథ మహర్షి అని కొనియాడారు. ఎవరైనా కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం అని పేర్కొంటారన్నారు. గంగను దివి నుంచి భువికి తీసుకువచ్చిన మహర్షి మంచినీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రాణకోటి కష్టాలు కూడా తీర్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని ఆయన పేర్కొన్నారు. సగర కులస్తులకు గుర్తింపు రావడానికి అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంగం అధ్యక్షులు గుంటి కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, గుంటి రవి, గుంటి వెంకటేష్ , గుంటి వెంకటేష్ , గుంటి మహేష్, గుంటి తిరుపతయ్య , గుంటి రంగస్వామి చీర్ల విజయభాస్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోట మే 14 ప్రభాతవార్త :** కొత్తకోట మున్సిపల్ కేంద్రంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణ సగర ఉప్పర సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పి. బుచ్చన్న, యస్ పి సురేష్ సాగర్ , అంజన్న, యస్ పి కురుమూర్తి, నరేంద్ర సాగర్, వినోద్ సాగర్, జనార్ధన్, యాదయ్య, విజయ భాస్కర్, జెసిబి రాము, మాధవులు రాములు, కె రమేష్ , రామాంజనేయులు, కరెంట్ రవి, రాజబాబు, యం రవి, కె కృష్ణ, వినోద్ కుమార్, యం శ్రీనివాసులు, పి రాములు, నవీన్, యం కృష్ణ , రాజు, చీర్ల రాజు, చీర్ల వెంకటయ్య, రాయిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల మండలంలో 71.36 శాతం..

**ఉప్పునుంతల, మే 14 ప్రభాతవార్త :** ఉప్పునుంతల మండలంలో సోమవారం జరిగిన సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో 71.36 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వివరించారు. మండలంలో మొత్తం ఓట్లు 30 వేల 483 ఓట్లకు గాను 21 వేల 755 పోలైనట్లు వివరించారు. పెనిమిళ్ల బూత్ 51లో మొత్తం ఓట్లుండగా 1203, 816 పోలైనవి. బూత్ నం.52లో 677 ఓట్లు ఉండగా, 42 ఓట్లు పోలైనట్లు వివరించారు. సిబి తండా, బూత్ నంబర్ 52/ఎలో మొత్తం ఓట్లు 235 ఉండగా 185 ఓట్లు పోలైనట్లు వివరించారు. సూర్యనాయక్ తండాలో బూత్ నంబర్ 52/బిలో మొత్తం ఓట్లు 360 ఉండగా 285 ఓట్లు పోలయ్యాయి. గువ్వలోనిపల్లి బూత్ నంబర్ 53లో మొత్తం ఓట్లు 867 పోలైనవి 514. లత్తిపూర్ బూత్ నంబర్54లో మొత్తం ఓట్లు 554, పోలైనవి 391, ఈరట్వాన్‌పల్లిలో బూత్ నంబర్ 54/ఎ లో మొత్తం ఓట్లు 619, పోలైవి 482. కొరటికల్ బూత్ నంబర్ 55లో 711 ఓట్లు ఉంగా పోలైనవి 519, రెండవ బూత్ నంబర్ 56లో 483 ఓట్లు ఉండగా, 390 పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. తిప్పాపూర్ బూత్ నంబర్ 56/ఎలో మొత్తం ఓట్లు 483, పోలైనవి 390 , కంసాన్‌పల్లి బూత్ నంబర్ 57లో మొత్తం ఓట్లు 994 ఉండగా, పోలైనవి 740. రెండో బూత్ నంబర్ 58లో మొత్తం ఓట్లు 523 ఉండగా, పోలైనవి 396. కంసాన్‌పల్లి తండాలో బూత్ నంబర్ 58/ఎంలో మొత్తం ఓట్లు 292ఉండగా, పోలైనవి 249. సదగోడు బూత్ నంబర్ 59లో మొత్తం ఓట్లు 576 ఉండగా, పోలైనవి 521. సదగోడు రెండో బూత్ నంబర్ 60లో మొత్తం ఓట్లు 661 ఉండగా, పోలైవి 408, తిరుమలాపురం బూత్ నంబర్ 61లో మొత్తం ఓట్లు 882 ఉండగా, పోలైని 555. మొలగర మొత్తం ఓట్లు 674 ఉండగా, పోలైనవి 482. పెద్దాపురంలో మొత్తం ఓట్లు 906 ఉండగా, పోలైనవి 710, లక్ష్మాపురం బూత్ నంబర్ 64లో మొత్తం ఓట్లు 1111 ఉండగా, పోలైనవి 811, మామిళ్ళపల్లి బూత్ నంబర్ 65లో మొత్తంఓట్లు 569 ఉండగా పోలైనవి 375, మామిళ్ళపల్లిలో బూత్ నంబర్ 66లో మొత్తం ఓట్లు 566 ఉండగా, పోలైనవి 411. దాసర్లపల్లి బూత్ నంబర్ 67లో మొత్తం ఓట్లు 838 ఉండగా, పోలైనవి 636, ఉప్పరిపల్లి బూత్ నంబర్ 68లో ఓట్లు 1090 ఉండగా, 705 ఓట్లు పోలైనవి, మర్రిపల్లి బూత్ నంబర్ 69లో మొత్తం 732 ఓట్లు ఉండగా, 530ఓట్లు పోలైనవి. మర్రిపల్లి బూత్ నంబర్ 70లో 673 ఓట్లు ఉండగా, 492 ఓట్లు పోలైనవి. ఉప్పునుంతల బూత్ నంబర్ 71లో 904 ఓట్లుగా 590, బూత్ నంబర్ 72లో 720 ఓట్లు, 464 పోలైనట్లు వివరించారు. ఉప్పునుంతల బూత్ నంబర్ 73లో మొత్తం ఓట్లు 1178 ఉండగా, 899 బూత్ నంబర్ 74లో మొత్తం ఓట్లు 1007 ఉండగా 710, బూత్ నంబర్ 75లో 205 సీట్లు ఉండగా, 137 పోలైనవి, రంగంపేటలో బూత్ నంబర్ 75/ఎంలో 100 ఓట్లకు గాను 74 పోలైనట్లు వివరించారు. గట్టుకాడిపల్లి బూత్ నంబర్ 75లో మొత్తం ఓట్లు 287ఉండగా 229 పోలైనవి దేవదారికుంట తండాలో బూత్ నంబర్ 76లో మొత్తం 1031 ఓట్లు ఉండగా 722, గట్టుమీది తండాలోబూత్ నంబర్ 76/ఎంలో 160ఓట్లకు 129 ఓట్లు, కొత్త రాంనగర్ బూత్ నంబర్ 76/బిలో మొత్తం ఓట్లు 122, పోలైవని 73, తాడూరులో బూత్ నంబర్ 77లో 1092 ఓట్లకు 806ఓట్లు, తాడూరులో బూత్ నంబర్ 77 లో మొత్తం ఓట్లు 78 లో 1163 ఓట్లకు 829 ఓట్లు, వెల్టూరులో బూత్‌నంబర్ 79లో 992 ఓట్లకు 682 ఓట్లు పోలయ్యాయ. వెల్టూరు బూత్ నంబర్ 80లో మొత్తం 310 ఓట్లకు 187, వెల్టూరు బూత్ నంబర్ 81లో మొత్తం 864కు 597ఓట్లు, సూర్య తండాలో బూత్ నంబర్ 80ఎలో మొత్తం ఓట్లు 360ఉండగా 239, పిరట్వాన్‌పల్లి బూత్ నంబర్ 82లో 821 ఓట్లకు 513 ఓట్లు, పిరట్వాన్‌పల్లి తండాలో బూత్ నంబ్ 82ఎలో 254 ఓట్లకు 185 ఓట్లు, అయ్యవారిపల్లి బూత్ నంబర్ 83లో 662 ఓట్లకు 488 ఓట్లు, అయ్యవారిపల్లి తండా బూత్ నంబర్ 83ఎ ఓట్లు 178కి 148ఓట్లు, రాయిచేడ్ బూత్ నంబర్ 123లో మొత్తం 640 ఓట్లకు గాను 514 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు వివరించారు.

## ఆత్మకూరులో కాంగ్రెస్ ఆదిపత్యం కొనసాగేనా..

**ఆత్మకూరు మే 14 ప్రభాతవార్త :** గత సంవత్సరం నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు అమరచింత మండలాల నుండి దాదాపు 5వేల ఓట్లకు పైబడి మెజారిటి సాధించిన అధికారి కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిపత్యం కొనసాగించి పట్టు నిలుపుకుంటుందా అంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు మండలం నుండి 200700 ఓట్లకు పైబడి కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించగా అమరచింత మండలం నుండి 3000 ఓట్లకు పైబడి ఆదిత్యాన్ని కొనసాగించింది గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో ఆదిత్యని కట్టబెట్టారు ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీలతో సంబంధం లేకుండా కేవలం మోడీ ఫోబియా ద్వారా బిజెపి తనకు ప్రతిస్థాయిలో ఆదిక్యమ్ లభిస్తుందని ధీమాను వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా బిజెపి టిఆర్ఎస్ పార్టీలో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీకి నష్టం చేకూర్చేందుకు విశ్వప్రయాత్నాలు కొనసాగించాయని కాంగ్రెస్ నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి గడచిన ఆరు నెలల కాలంలోనే కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం కొనసాగుతుందా లేదా అనే విషయంపై పలువురు విశేషంగా చర్చించుకుంటున్నారు ఇదిలా ఉండగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కల్లుగీత పారిశ్రామిక విభాగం రాష్ట్ర చైర్మన్ నాగరాజుగౌడ్ తదితరులతో పాటుగా గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచి 45 వేల ఓట్లకు పైబడి సాధించిన మాదిరెడ్డి జలంధర్ రెడ్డి లోక్‌సభ ఎన్నికలకు 15 రోజుల ముందు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో ఆదిత్యాన్ని కొనసాగించగలుగుతామని కాంగ్రెస్ నేతలు భీమా వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఉమ్మడి ఆత్మకూరు మండలంలో మాత్రం అధికార కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్య పోటీ తీవ్రస్థాయిలో నెలకొన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన మెజార్టీని నిలుపుకుంటూ లేదా మోడీ ఫోబియాతో బిజెపి ఆస్థానాన్ని ఆక్రమిస్తుందా అంటూ పలువురు సీనియర్ రాజకీయ నాయకులు సైతం చర్చించుకోవడం విశేషం.

## అరుణమ్మ విజయం తథ్యం..మోడీ ప్రభుత్వం ఖాయం..!

**మక్తల్, మే 14 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన డికె అరుణ విజయం తథ్యమని పోలింగ్ సరళి నిరూపించిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మికాంత్‌రెడ్డి అన్నారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని తేలిపోయిందని అన్నారు. మంగళవారం నర్వలో తన స్వగృహంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజెపి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేసి ప్రతి ఓటర్ దగ్గరికి వెళ్లి చేసి ప్రచారం ప్రజల మనసును మార్చిందని ఆయన అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా జాగృతమైన ప్రజలు దేశభద్రతను, దేశ ఆర్థిక



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

అభివృద్ధిని కోరుకుని బిజెపికి ఓట్లు వేశారని ఆయన అన్నారు. మోదా పట్ల నిశ్శబ్ద విప్లవం మొదలైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకులు, తమ ప్రభుత్వం ఉందని ప్రభుత్వ పథకాల లబ్దిదారులుగా ఎంపిక చేయబోమని ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా భయపెట్టినా ప్రజలు ఓటు వేయడంలో తమ స్వేచ్ఛను ఉపయోగించుకున్నారని ఆయన అన్నారు. వృద్ధాప్య పింఛన్ల పెంపు, రైతు రుణమాఫీ, ఐదు గ్యారంటీల అమలు, రైతు భరోసా పెంపులో మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు సరైన తీర్పును ఇచ్చారని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థి అరుణమ్మ విజయం కొరకు పని చేసిన ప్రతి కార్యకర్త కృషికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బిజెవైఎం ఉపాధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, బిజెపి నాయకులు జగన్నాథం, వెంకటేశ్వర్‌రావు, నరెందర్‌రెడ్డి, కృష్ణయ్య, అజితసింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

## పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

**ఉప్పునుంతల, మే 14 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల బిసి కాలనీ (తూర్పు)కు చెందిన మామిళ్ళ తిరుపతయ్య (45) అనే వ్యక్తి మంగళవారం వేకువజామున గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతల సమాచారం మేరకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణమృతుని ఇంటికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ వారిని పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి భార్య పద్మతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

అనంతరెడ్డి, స్థానిక నాయకులు కొత్త చిన్నజంగిరెడ్డి, తిప్పర్తి జగన్మోహన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శేఖర్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

**కొత్తకోట మే 14 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మొదటి ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఉద్యమకారుడు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి జన్మదిన వేడుకలు మంగళవారం కొత్తకోటలో మాదిగ జేఏసీ ప్రోగ్రాం ఇంచార్జి నారామాన్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా అంబేద్కర్ కాలనీలో కేకు కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, విద్యార్థి ఉద్యమాల యుద్ధ వీరుడు, ఉన్నత విద్యావంతుడు ,డా పిడమర్తి రవికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, సురేష్, నవీన్, భాస్కర్ అంజి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం




**వెల్దండ, మే 14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన బండ లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి గ్రామ నాయకులు సిద్దగోని రమేష్‌గౌడ్ రూ.3వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ నాయకుల ద్వారా అందించారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవిగౌడ్, పరమేష్‌గౌడ్, మల్లయ్య, రాములు, శేఖర్, జంగయ్య, భీరయ్య, సత్తయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## సెంట్రల్ యూనివర్శిటీ ఎంట్రెన్స్ పరీక్ష...

**ఇటిక్యాల మే 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి టెక్నో పాఠశాలలో మే 15 బుధవారం నుండి 18 వ తేదీ శనివారం వరకు సెంట్రల్ యూనివర్సిటీ అండర్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరీక్ష కేంద్రం సూపరిడెంట్ వెంకటేశ్వరరావు పాఠశాల ప్రిన్సిపల్ నందిని తెలిపారు. ఈ పరీక్షలు ప్రతిరోజు షిప్టుల వారిగా నిర్వహించబడతాయని ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు బయోమెట్రిక్ ద్వారా డిటెక్టర్ల సహాయంతో చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతిస్తారని అలాగే పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు వస్తువులు సెల్ ఫోన్ వంటివి తీసుకురావద్దని సూచించారు. అలాగే పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి నిషేధించబడిన ఏదైనా వస్తువులను ఉన్నట్లయితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతున్నట్లుగా పరీక్ష కేంద్రం సూపరిడెంట్ వెంకటేశ్వరరావు సరస్వాతి పాఠశాల ప్రిన్సిపల్ నందిని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు సూచన చేశారు.

## ట్రస్మా రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యుడిగా లక్ష్మణ్..!!

**భూత్పూర్, మే 14, ప్రభాతవార్త :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర ఎన్నికల కమిటీ సభ్యుడిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ ఐదు జిల్లాల నుంచి జిల్లా కేంద్రానికి చెందిన జ్ఞానభారతీ హైస్కూల్ అధినేత, కరస్పాండెంట్ బి లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ 33జిల్లాల నుంచి 9మంది



సభ్యులకుగాను లక్ష్మణ్‌కు ఈ అవకాశం దక్కింది. సభ్యుడిగా ఎన్నికైన లక్ష్మణ్ 33జిల్లాల్లో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రాతినిత్యం వహిస్తారు. లక్ష్మణ్‌పాలమూరు ఉమ్మడి ఐదు జిల్లాల ట్రస్మాకు ఎన్నికల బాధ్యుడిగా వ్యవహరిస్తారు.

**డీఈఓకు కృతజ్ఞతలు :**

ఇటీవల జిల్లాలో ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌కు జిల్లా ట్రస్మా తరఫున కృతజ్ఞతలు తెల్పుతున్నట్లు లక్ష్మణ్ అన్నారు. జిల్లాలోని ప్రైవేట్ రికగ్నైజ్డ్ స్కూల్స్ ఇంకా ఎవరైన గుర్తింపు పొందనట్లయితే వెంటనే గుర్తింపు పొందాలని, ఈ విద్యా సంవత్సరం నుంచి నర్సరీ నుంచే యుడైస్ చేయిం చాల్సి ఉంటుందని, గుర్తింపు లేని పక్షంలో తమ పాఠశాలకు వెంటనే గుర్తింపు తెచ్చుకోవాలని, పిల్లల భవిష్యత్తుతో ఆడుకోవద్దని లక్ష్మణ్ హితవు చెప్పారు.

## కరెంటు షాక్‌తో మక్తల్ వాసి మృతి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్,మే 14 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణానికి చెందిన టివిఎస్ షోరూం నిర్వాహకుడు మహేష్‌గౌడ్ కరెంటు షాక్‌తో సోమవారం రాత్రి మృతి చెందాడు. పట్టణంలో నూతనంగా ఇల్లు నిర్మాణం చేపడుతున్న సమయంలో ఈయనకు కరెంటు వైర్ తగిలి షాక్‌కు గురయ్యాడు. చికిత్స నిమిత్తం హుటాహుటిన కుటుంబ సభ్యులుఆసుపత్రికి తరలించారు. వైద్యులు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆసుపత్రికి వచ్చి స్థితిగతులు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో 69.01 పోలింగ్ శాతం నమోదు

**-నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**



నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 14 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అలంపూర్, గద్వాల,వనపర్తి, కొల్లాపూర్, నాగర్ కర్నూల్,అచ్చంపేట,కల్వకుర్తితో పాటు 7అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 2057 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్‌ముగిసే సరికి 69.01శాతం పోలింగ్ నమోదైనట్లు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు.గత 2019లో మే నెలలో నిర్వహించిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో 62.33 పోలింగ్‌శాతం నమోదుకాగా ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో 69.01 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు.

**నాగర్‌కర్నూల్ లోక్ సభ ఎన్నికల్లో 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఓటర్ల సంఖ్య, పోలైన ఓటర్ల వివరాలు:** 78వ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 307 పోలింగ్ కేంద్రాల్లో 2,73,863 ఓట్లకు గాను 1,82,552 ఓట్లు నమోదు కాగా 66.66 శాతం పోలింగ్ నమోదైంది.79వ గద్వాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 303 పోలింగ్ కేంద్రాల్లో 2,56,637 ఓట్లకు గాను 1,92, 300 ఓట్లు నమోదు కాగా 74.93 శాతం పోలింగ్ నమోదైంది. 80వ అలంపూర్ అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలోని 291 పోలింగ్ కేంద్రాల్లో 2,40, 063 ఓట్లకు గాను 1,77,780 ఓట్లు నమోదు కాగా 74.06 శాతం పోలింగ్ నమోదైంది.81వ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 264 పోలింగ్ కేంద్రాల్లో 2,36,094 ఓట్లకు గాను 1,60,304 ఓట్లు నమోదు కాగా 67.94 శాతం పోలింగ్ నమోదైంది.82వ అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గ పరిధి లోని 339 పోలింగ్ కేంద్రాల్లో 2,47,729 ఓట్లకు గాను 1,61,301 ఓట్లు నమోదు కాగా 65.11 శాతం పోలింగ్ నమోదైంది.83వ కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 271 పోలింగ్ కేంద్రాల్లో 2,44, 405 ఓట్లకు గాను 1,77,226 ఓట్లు నమోదు కాగా 72.51 శాతం పోలింగ్ నమోదైంది.85వ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 282 పోలింగ్ కేంద్రాల్లో 2,39,463 ఓట్లకు గాను 1,55,917 ఓట్లు నమోదు కాగా 72.51శాతం పోలింగ్ నమోదైంది.నాగర్‌కర్నూల్ పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికలుప్రశాంతవాతావరణంలోపూర్తైనట్లుకలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు.


## దొంగలున్నారు జాగ్రత్త!

- ◆స్వీయ నియంత్రణతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ◆వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మే14 ప్రభాతవార్త :** ఎండలో ఉష్ణోగ్రతలకు ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతుండడం చాలా చూస్తుంటాం రాత్రి వేళలో ఇండ్లలో వేడి గాలి వీస్తుండడంతో కాస్త ఉపశమనమైన దొరుకుతుందని కుటుంబ సమేతంగా ఇండ్ల ముందు ఆరు బయట పడుకుంటే దొంగల బెడద తప్పడం లేదు ఆరుగాలం శ్రమించి నాలుగు పైసలు వెనక్కి వేసుకుని కాస్తగా వెండి ఆభరణాలు, బంగారు అభరణాలు మహిళలు పెట్టుకోవడమే దౌర్భాగ్యం అయిపోయింది దొంగల బెడద అంతా ఇంతా కాదు వేసవి కాలం వచ్చిందంటే పోలీసులకు సవాల్ విసురుతుంటారు.ఈ సందర్భంగా రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి ఎస్పి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యక్రమానికి చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు స్వీయ నియంత్రణ తప్పక పాటించాలని,మహిళలు ప్రధానంగా వారికున్న ఆభరణాలను బ్యాంకుల్లో గాని లాకర్లో గాని దాచుకోవాలని అలాగే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వల్ల ఆపద కొని తెచ్చుకోవద్దాన్నారు.ప్రతి ఒక్కరూ వారి ఇంటికి సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని,సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినందుకు స్వచ్ఛందంగా దాతలు సహకరించాలని కోరారు.జరుగుతున్న సంఘటన ఉద్దేశించి పట్టణంలో,మండలంలో ప్రచారం చేపట్టారు.అనంతరం ప్రచార రతాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోప్లాపూర్‌లో కోటమైసమ్మ బోనాలు



కోటమైసమ్మ బోనాల సంబురాలు నిర్వహిస్తున్న మహిళలు, గ్రామ పెద్దలు

**భూత్పూర్,మే 14,ప్రభాతవార్త:** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు గోప్లాపూర్‌లో మంగళవారం కోట మైసమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో బోనం కలశాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల సత్యనారాయణ,బీజేపీకి చెందిన పట్నం శ్రీశైలం,పట్నం రాములు ఇతర నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైన్స్ యాజమాన్యం దాడిలో గాయపడ్డ యువకుడు మృతి

**పరారీలో బండమీదిపల్లి సాయి మల్లికార్జున వైన్స్ యాజమాన్యం**



శ్రీకాంత్ (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 14 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బండమీదిపల్లి వద్ద ఉన్న సాయి మల్లికార్జున వైన్స్ యాజమాన్యం దాడిలో గాయపడ్డ శ్రీకాంత్ (25) మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామానికి చెందిన ముష్టి శ్రీకాంత్ గతనెల 25న బండమీదిల్లిలోని సాయి మల్లికార్జున వైన్స్ వద్దకు మద్యం కోసం వెళ్లాడు. నిర్వాహకులు కొంత దురుసుగా ప్రవర్తించడంతో వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో శ్రీకాంత్ చేతి వేళ్లకు, కన్నుకు బలంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోనే యశోద ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా మంగళ వారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు శ్రీకాంత్ తల్లి ఫిర్యాదు మేరకు సాయి మల్లికార్జున్ వైన్స్ యాజమాన్యం నిర్వాహకులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు మహబూబ్‌నగర్ రూరల్ సిఐ గాంధి నాయక్ తెలిపారు. వైన్స్ యాజమాన్యం, దాడికి పాల్పడిన వారు పరారీలో ఉన్నట్లు సిఐ వెల్లడించారు.

## టిఆర్ఎస్ హయాంలో అధికారికంగా మహర్షి జయంతి

**●మాజీ మంత్రి వి శ్రీనివాస్‌గౌడ్**



భగీరథ మహర్షి జయంతి వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 14 ప్రభాతవార్త:** భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు అధికారికంగా చేయాలని అడిగిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గుర్తు చేశారు. మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్టు వద్ద నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో భగీరథ మహర్షి పెద్ద విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని వివిధ సామాజిక వర్గాల ఆత్మగౌరవ భవనాలు, విగ్రహాల ఏర్పాటును కొనసాగించాలని కోరారు. గత ప్రభుత్వంలో మంజూరు అయిన వాటిని నిలిపి వేయకుండా పూర్తి చేసేందుకు ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, బిఆర్ఎస్ నాయకులు కెసి నర్సింలు, కట్టా రవికిషన్ పాల్గొన్నారు.

## మహాజ్ఞాని భగీరథ మహర్షి

### ఘనంగా సగర భగీరథ జయంతి వేడుకలు



భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,మే 14 ప్రభాతవార్త:** సగర భగీరథ మహర్షి మహాజ్ఞాని, పరోపకారానికి పెట్టింది పేరు అని, దీక్షకు, సహనానికి ప్రతి రూపం అని, ఎంత కష్టాన్నయినా లెక్క చేయకుండా అనుకున్నది సాధించాడని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్ అన్నారు. సగర భగీరథ మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి, బిసి కుల సంఘ పెద్దలు, నాయకుల సమక్షంలో ఘనంగా జయంతి నివాళులర్పించారు. ఎవరైనా కఠోర శ్రమచేసి దేన్నయినా సాధిస్తే భగరథ ప్రయత్నం చేశారని ఒప్పుకుంటామని, దానికి ప్రత్యక్ష దైవంగా భగీరథుడు ఎంతో కష్టపడి దివి నుండి గంగను భువికి తీసుకొచ్చాడని కొనియాడారు.

**మున్సిపల్ ఛైర్మన్ నివాళి...**మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్టు వద్ద ఏర్పాటు చేసిన సగర మహర్షి విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన ఆనంద్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.



బిసి సమాజ్ కార్యాలయంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు

కార్యక్రమంలో బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ సవారి సత్యం, జిల్లా సగర సంగం నాయకుడు సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, దేవరకద్ర బిసి సమాజ్ నియోజకవర్గ కన్వీనర్ శేఖర్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహెందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగి లక్ష్మికాంత్, రజక రిజర్వేషన్ జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాసులు, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ డికె నాయి, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, ముదిరాజ్ సంఘం నాయకులు గంజి ఆంజనేయులు, రజక రిజర్వేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు శివన్న, బిసి సమాజ్ సభ్యులు సుక్కలి భాస్కర్, మల్లేష్, కోళ్లరాజు, ఆంజనేయులు, మహెందర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రతలో పత్తి సాగుపై అవగాహన



మాట్లాడుతున్న కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి

**బిజినేపల్లి,మే 14 ప్రభాతవార్త:** రాబోయే వానాకాలం సీజన్‌లో అధిక సాంద్రతలో పత్తి సాగుపై వివిధ విత్తన సంస్థల ప్రతినిధులతో అవగాహన, పరస్పర చర్చ నిర్వహించిట్లు కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పాలెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ అధిక సాంద్రతలో పత్తి సాగులో ముఖ్యమైన యాజమాన్యం గురించి విపులంగా వివరించారు. సాగుకు సంబంధించిన అవరోధాలు, వాటికి పరిష్కారాల గురించి పరస్పరం విత్తన సంస్థల ప్రతినిధులతో చర్చించినట్లు పేర్కొన్నారు. వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో పత్తిసాగు చేపట్టే అవకాశం ఉన్నందున డిమాండ్‌కు తగినట్లుగా నాణ్యమైన విత్తనాలను సకాలంలో సరఫరా చేయాలని సూచించారు. ప్రస్తుతం పత్తి విత్తనాలను న్యూమాటిక్ ప్లాంటర్ను ఉపయోగించి విత్తుకోవడం సులభతరమే కాకుండాలాభదాయకమని అన్నారు. వ్యవసాయ రంగంలో రోజు రోజుకు పెరుగుతున్న సాంకేతికపరిజ్ఞానంపై క్షేత్రస్థాయిలో రైతులు వినియోగించుకునేలాఅవగాహన కల్పించాలని సూచించారు.కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలుడా.ఓ.శైల, డా.బి.రాజశేఖర్,విత్తన సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

## ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె అరుణ

**మక్తల్,మే 14 ప్రభాతవార్త :** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని ఓట్లేసిన ఓటరు మహాశయులకు, ప్రతి బిజెపి కార్యకర్తకు పేరు పేరున ధన్యవాదాలు. ఈ దేశం కోసం ధర్మంకోసం మన పాలమూరు ప్రతి కోసం మీ డికె అరుణమ్మను నమ్మి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసిన అందరికి రుణపడి ఉంటానని తెలియ జేశారు.మీరునాపై ఉంచిననమ్మకం, నాకోసం పడిన ప్రయా స, మీరు చూపిన ఆదరణ ఎన్నటికి మరిచిపోలేనన్నారు. మన ప్రధాని నరెంద్ర మోడీకి మీరు మాటిచ్చినట్లుగానే పాలమూరు సీటుభారీ మెజార్టీ తో గెలవబోతున్నాం. ఆయన ఆశీస్సులతో ఈ ప్రాంతాన్ని మరింత అభి వృద్ధి చేస్తానని వ మీ అందరికి మాటిస్తున్నానని అన్నారు.

## వెండితెర నటుడికి ప్రపంచ వేదికలపై గౌరవం



**వనపర్తి ప్రతినిధి మే 14 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణానికి చెందిన ఉప్పగాంటి రాఘవేందర్ ఇంటర్నేషనల్ ఫిలింఫెస్టినో పాల్గొనే అవకాశం లభించడంపట్ల పలువురు కవులు,కళాకారులు,కళాభి మానులు,హర్షం వ్యక్తం చేశారు.ఫ్రాన్స్ దేశం జరుగుతున్న కేమ్ ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఆహ్వానం తాను ఎడిటింగ్ చేసిన ఇన్ట్రీట్ అనే ఒకగంట 15 నిమిషాలు ఉన్న చిత్రం ఆ ఫిలిం ఫెస్టివల్లో ప్రదర్శించడానికి ఎన్నిక చేయబడింది.అందుకుగాను రాఘవేందర్‌ను అందులా పాల్గొనడానికి నిర్వాహకులు ఆహ్వానించారు.ఉప్పగాంటి రాఘవేంధర్ 2012 నుండి 2018 వరకు పూమికేలోని ఫిల్మ్ టిలిరిన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇండి యాలో ఫిల్మీ ఎడిటింగ్ విభాగులో పి.జి డిప్లొమా పూర్తి చేశారు.అక్కడ శిక్షణను పూర్తి చేసుకున్న ఆయనకు మల్లేశం,(24 ల్ డట్ ఫార్ మంటే) అనే సినిమాకు ఎడిటింగ్ చేసే అవకాశం లభించింది.ఈ రెండు చిత్రాలు ప్రేక్షకులకు విశేషంగా అలరించాయి. అలాంటి వేదికలపై వనపర్తి వాసునికి గౌరవం దక్కడం చాలామంది అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**- మిడ్జిల్ మండలం వస్పులలో ఘటన**

**మిడ్జిల్ రూరల్, మే14, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన ఘటన మిడ్జిల్ మండలం వస్పుల గ్రామంలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. వస్పుల గ్రామానికి చెందిన శ్రీశైలం(36) సోమవారం సాయంత్రం తన పొలం పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఫ్యూజ్ పోయింది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులకు ఎలాంటి సమాచారం అందించకుండా ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి ఫ్యూజ్ మార్చే ప్రయత్నం చేశాడు.అయితే అప్పటికే ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరా జరుగుతుండడంతో గమనించని రైతు ట్రాన్స్‌ఫార్మర్ ముట్టుకోవడంతో షాక్ తగిలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో రాత్రి వరకు ఎవరూ చూడలేదు. తోటి రైతులు రాత్రి 7గంటల సమయంలో గమనించగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. కాగా శ్రీశైలానికి భార్య సంధ్య, కుమారుడు, కూతురు ఉన్నారు. చిన్నవయస్సులోనే మృత్యుఒడిలోకి చేరడంతో కుటుంబ సభ్యుల రోదనలుమిన్నంటాయి.దీంతోగ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ఆర్టీసీ బస్సుఢీ తల్లి, కొడుకులకు గాయాలు

**బిజినేపల్లి,మే 14 ప్రభాతవార్త:** ఆర్టీసి బస్సు బైక్‌ను ఢీకొట్టడంతో తల్లి, కొడు కులు గాయాల పాలైన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. మంగళవారం వెల్గొండ తండాకు చెందిన రాత్లావత్‌దేవి, భర్త సక్రునాయక్ అనారోగ్యంతో బాధపడుతున్న కొడుకు సందీప్ తీసుకుని మండల కేంద్రంలో ఆసుపత్రికి బైక్‌పై బయల్దేరారు. నాగర్‌కర్నూల్ నుంచి బిజినేపల్లి బస్టాండ్‌లోకి మలుపు తీసుకుంటున్న ఆర్టీసి బస్సు ప్రమాదవశాత్తు బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న రాత్లావత్ దేవికి కాలు విరగ్గా, సందీప్ నాయక్‌కు చెయ్యి విరిగింది. బైక్ నడుపుతున్న సక్రునాయక్‌కు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108కు సమాచారం ఇచ్చి చికిత్స కోసం నాగర్‌కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## అతివేగం.. అనర్థం

- ●ప్రమాదాలకు కేరాఫ్‌గా బ్లాక్ స్పాట్
- ●ఉమ్మడి జిల్లాలో హైవేపై యాక్సిడెంట్ గుర్తింపు
- ●అత్యంత ప్రమాదకరంగా బ్లాక్ స్పాట్లు
- ●మద్యం తాగి డ్రైవింగ్ చేయడం.. అతివేగం వల్లే ఎక్కువ ప్రమాదాలు
- ●అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మే14, ప్రభాతవార్త:** అతివేగం వల్లే అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. జాతీయ రహదారిపై రయ్ రయ్ మంటూ దూసుకుపోవడం సరదాగా అనిపించినా రెప్పపాటులో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం బాధను మిగిలిస్తున్నది. అయితే జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. వీటిపై పోలీస్,ఆర్టీఏ అధికారులు చర్యలుతీసుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అత్యంత ప్రమాదకరమైన ప్రమాద ప్రాంతాలను నేషనల్ హైవే అధికారులు, ఆర్టీఏ అధికారుల, పోలీస్ యంత్రాంగం సమిష్టిగా గుర్తించింది. ఈమేరకు ఆయా ప్రాంతాల్లో జాగ్రత్తగా వాహనాలు నడిపించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే చాలా సార్లు ప్రమా దాలు జరిగే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

**బ్లాక్ స్పాట్..**

భారతీయ రోడ్ రవాణా మంత్రిత్వ శాఖ ప్రకారం ఏదైనా జాతీయ రహదారిపై 500మీటర్ల పరిధిలో గడిచిన మూడేండ్లలో అత్యంత దారుణ ప్రమాదాలు అయిదు జరిగి దానిలో 10మందికిపైగా మరణించినా లేదా తీవ్రంగా గాయపడినా దానిని బ్లాక్ స్పాట్‌గా గుర్తిస్తారు. అయితే ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 16కుపైగా బ్లాక్ స్పాట్లు ఉండడం గమనార్హం. అయితే బ్లాక్‌స్పాట్ల వద్ద రహదారిపై సరిదిద్దు చర్యలకు పోలీస్, ఆర్డీఏ, నేషనల్ హైవే అధికారులు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. బ్లాక్ స్పాట్లు గుర్తించి ప్రదేశాల్లో రహదారుల విస్తరణ,మలుపుల వద్ద చెట్ల తొలగింపు, ఎత్తు ప్రదేశాల్లో రోడు సమతలంగా చేయడం, సూచిక బోర్డులు లాంటి చర్యలు తీసుకుంటున్నారు.

**మహబూబ్‌నగర్‌లో 224ప్రమాదాలు..**

రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత యేడాదిలో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో 237మంది రోడ్డు ప్రమాదంలో మరణించారు. అయితే వీటిపై 224 కేసులు నమోదు చేయగా 224మంది క్షతగాత్రులయ్యారు. అయితే ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేంగంగా వాహనాలు నడుపడం తరుచూ ప్రమాదాలకు కారణాలుగా అధికారులు చెబుతున్నారు. వీటికితోడు జాతీయ రహదారిలో ఇష్టారీతిగా రోడ్డు కోతలు పెట్టి అటు ఇటు వాహనాలు తిరుగుతుండడం ప్రమాదాలకు కారణంగా చెబుతున్నారు. 2022తో పోల్చితే 2023లో ప్రమాదాలు, మరణాల సంఖ్య కాస్త పెరిగింది. గత వారం రోజుల కింద జాతీయ రహదారిపై బాలానగర్ చౌరాస్తా వద్ద అతి వేగంగా వచ్చిన డీసీఎం బైక్, ఆటోను ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా మరో ఇద్దరు మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించాక మృత్యువాత పడ్డారు. బాలానగర్‌లో సంత ఉండడం, అత్యంత రద్దీ ప్రాంతం కావడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఆయా గ్రామస్తులు వినతులు సమర్పించినా అండర్‌పాస్ కానీ ఫ్లైఓవర్ కానీ ఏర్పాటుకు అడుగులు పడకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది, అయితే మొన్నటి ప్రమాదం తర్వాత జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పందిస్తూ ఫ్లైఓవర్ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.




**జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్..**

1. బాలానగర్ మండల కేంద్రంలోని చౌరస్తా
2. బాలానగర్ పరిధిలోని కేతీరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు
3. బాలానగర్ పరిధిలోని రంగారెడ్డి గూడ చౌరాస్తా
4. రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి చౌరాస్తా
5. జడ్చర్ల పరిధిలోని పోలెపల్లి సెజ్ చౌరాస్తా.
6. జడ్చర్ల పరిధిలోని మాచారం క్రాస్ రోడ్డు..
7. జడ్చర్ల పరిధిలోని బూరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు..
8. జడ్చర్ల పరిధిలోని మాచారం క్రాస్ రోడ్డు.. మల్లెబోయిన్‌పల్లి క్రాస్ రోడ్డు
9. మూసాపేట పరిధిలోని చౌరస్తా
10. అడ్డాకుల చౌరస్తా
11. జడ్చర్ల పరిధిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి హౌసింగ్ బోర్డు కాలనీ
12. జడ్చర్ల పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎల్ఐసీ ఆఫీస్
13. జడ్చర్ల పరిధిలోని గంగాపూర్ లిమిట్స్‌లో..
14. న్యూటౌన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా
15. మిడ్జిల్ మండల పరిధిలో..
16. భూత్పూర్ మండల పరిధిలోని అమిస్తాపూర్‌లో..
17. ఏనుగొండ వద్ద

**అవగాహన కల్పిస్తున్నాం..**

రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆర్టీఏ అధికారుల సమన్వయంతో వార్షోత్సవాలు నిర్వహించి ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. హైవేపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించాం. స్పీడ్ కంట్రోలర్, స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశాం.ప్రమాద హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేశాం. మద్యం తాగి, అతివేగంగా వాహనాలు నడపడం వల్లే అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటు న్నాయి. ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇంట్లో మన కోసం కుటుంబ సభ్యులు వేచి ఉంటారు. జాగ్రత్తగా వాహనాలు నడిపి, క్షేమంగా ఇంటికి వెళ్దాం.

**- హర్షవర్ధన్, ఎస్పీ మహబూబ్‌నగర్**



